క్లుప్తంగా

వృద్ధులు, దివ్యాంగులకు చేయూత



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ముబారక్ నగర్ ప్రాంతానికి చెందిన రమణరెడ్డి, లక్ష్మీదేవిల కూతురు మాధవరెడ్డి పుట్టిన రోజున సందర్భంగా ఆదివారం స్నేహసొసైటీలో వృద్ధులు, దివ్యాంగులకు రూ.25వేల ఆర్థిక సహాయం చేశారు. తమ కుమార్తె తొమ్మిదేళ్ల క్రితం మృతిచెందగా, ఆమె ఆత్మ శాంతి చేకూరాలని సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తండ్రి రమణరెడ్డి, తల్లి లక్ష్మీదేవి, మేనత్త సుబ్బలక్ష్మి తెలిపారు. స్నేహ సొసైటీ నిర్వాహకులు సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



నగరంలోని ఓ రెస్టారెంట్ వద్ద వివిధ రకాల వంటకాలను తయారు చేస్తున్న నిర్వాహకులు



నెహ్రూపార్క్‌లో కేక్‌లను కొనుగోలు చేస్తున్న నగరవాసులు



నగరంలోని కాకతీయ కళాశాలలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

నగరంలో న్యూ ఇయర్ సందడి

నిజామాబాద్ నగర మార్కెట్‌లో ఆదివారం న్యూ ఇయర్ సందర్భంగా సందడి నెలకొంది. నగరవాసులతోపాటు, చుట్టుపక్కల గ్రామాల వాసులు నగరంలోని బేకరి దుకాణాలు, హోటళ్లలో తినుబండారాలు, కేకులు కొనుగోలు చేయడానికి భారీగా తరలివచ్చారు. అలాగే పలు రెస్టారెంట్ల వద్ద నాన్ వెజ్ ఐటెమ్స్ కొనుగోలు చేయడానికి ప్రజలు ఆసక్తి చూపారు. న్యూ ఇయర్ సందర్భంగా నగరంలోని ఆయా దుకాణాలు ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్లు ప్రకటించడంతో కొనుగోళ్లు భారీగా జరిగాయి. నగరంలోని కాకతీయ విద్యాసంస్థలో న్యూ ఇయర్ సందర్భంగా విద్యార్థినులు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అలాగే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోప్రజలు న్యూయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువత కేక్ కట్‌చేసి, టపాకాయలు కాల్చి న్యూఇయర్‌కు స్వాగతం పలికారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్/ నిజామాబాద్ రూరల్



రోటీని గాలిలో ఎగురవేసి తయారు చేస్తున్న దృశ్యం



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు



నగరంలోని పూల దుకాణం వద్ద సిద్ధంగా ఉంచిన పుష్పగుచ్ఛాలు



కాకతీయ కళాశాలలో విద్యార్థుల మధ్య కేక్‌కట్ చేస్తున్న కాకతీయ యజమాని, ప్రిన్సిపాళ్లు, తదితరులు



డిచ్‌పల్లి బేకరిలో ఏర్పాటు చేసిన కేకులు



బర్దిపూర్‌లో కేక కట్ చేస్తున్న బాలికలు



నృత్యాలు చేస్తున్న యువతులు

పేదల అభ్యున్నతే ప్రధాని లక్ష్యం

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- నగరంలో మన్ కీ బాత్ వీక్షణ

సుభాష్‌నగర్: పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రధాని మోదీ ముందుకు సాగుతున్నారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని 9వ డివిజన్‌లో బీజేపీ జిల్లా మండలశాఖ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు సుందర్ రాథోడ్ నివాసంలో ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీక్షించారు. అంతకుముందు సుందర్ రాథోడ్ నివాసంలో టిఫిక్ బైఠక్‌కు వెళ్లారు. అనంతరం ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ బడుగుల ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తూ, వారి కోసమే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు పుట్ట వీరేందర్, నాయకులు కోడూర్ నాగరాజు, సాయినాథ్, కిరణ్, మఠం పవన్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ఎమ్మెల్యే, బీజేపీ నేతలు

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నేతలు



సిరికొండ: మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రమేష్‌ను మండలానికి కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సైకి శాలువా కప్పి సన్మానం చేశారు. పార్టీ నాయకులు బాకారం రవి, రాజేశ్వర్‌గౌడ్, రాంరెడ్డి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు



మానాల మోహన్‌రెడ్డి

ఖలీల్‌వాడి: జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు, డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం శాంతి, సంపద, ఆరోగ్యాన్ని కలిగిస్తుందని ఆశిస్తూ, కొత్త ఆశలకు ఊపిరి పోసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మీ అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్దామని ఆకాంక్షించారు.

ఆధ్యాత్మికం

అయ్యప్పస్వామి పడిపూజ



సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు రామాలయంలో ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ బచ్చు పురుషోత్తం గుప్తా ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మెట్ల పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయ్యప్ప ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు బండారి నరేష్, గడ్కోల్, పెద్దవాల్గోట్, కొండూర్, సిరికొండ, న్యావనంది తదితర గ్రామాలకు చెందిన అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

వైభవంగా అయోధ్య అక్షింతల శోభాయాత్ర



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్‌లో ఆదివారం అయోధ్య సీతరాముల అక్షింతలతో శోభాయాత్ర అంగరంగా వైభవంగా నిర్వహించారు. శోభాయాత్రకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ రిత్విక్, ఎంపీటీసీ గంగారెడ్డి, వీడీసీ సభ్యులు బాజన్న, గంగాధర్‌గౌడ్, అజయ్, వినీత్, నరేష్, యోసెఫ్,అయ్యప్ప సేవా సమితి సభ్యులు నిమ్మల నితిన్, నర్సారెడ్డి, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ: నగరంలోని పలు డివిజన్లలో ఆదివారం అయోధ్య అక్షింతల శోభాయాత్ర కొనసాగింది. ఈసందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే వీహెచ్‌పీ అర్బన్ ప్రబారి ధాత్రిక రమేష్, బీజేపీ ఓబీసీ మోర్చా గిరిబాబు, జిల్లా అధ్యక్షుడు అనిల్ కదం, బబ్లు బహి, నాగార్జున, బంజా రమేష్, ప్రదీప్, శివ, చరణ్, అజయ్, హైందవ సోదరులు పాల్గొన్నారు.



వీఆర్‌ఏలకు పెండింగ్ వేతనాలను చెల్లించాలి



ఖలీల్‌వాడి: వీఆర్‌ఏలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం వీఆర్‌ఏ వ్యవస్థను రద్దుచేసి వీఆర్‌ఏలను ఇతర శాఖలలోకి పంపించారన్నారు. కానీ వారికి ఇప్పటికీ వేతనం ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా వెంటనే పెండింగులో ఉన్న 6 నెలల వేతనాలు చెల్లించాలన్నారు. రిటైర్డ్ అయిన వారికి బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు దేవేందర్, ఆనంద్, బాలకృష్ణ పాల్గొన్నారు.

గురుస్వామికి సన్మానం



నిజామాబాద్ సిటీ: నగరంలోని అయ్యప్ప ఆలయంలో గురుస్వామి మనోహర్‌రెడ్డిని ఆదివారం అయ్యప్పమాలధారులు సన్మానించారు. ఈసందర్భంగా స్వాములు మాట్లాడుతూ.. గురుస్వామి గత 32 సంవత్సరాలుగా అయ్యప్ప మాల దీక్ష వేసుకోవడంతోపాటు, అయ్యప్ప స్వాములకు చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకుని సన్మానించినట్లు తెలిపారు.

ఘనంగా మల్లయ్య స్వామి ఉత్సవాలు



ధర్పల్లి: మండలకేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మల్లయ్య పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు బెల్లం పానకంతో వండిన బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణం చేసి తమ ఇష్టదైవానికి సమర్పించారు. ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో మల్లన్న పట్నాలు వేయించి మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేపట్టారు. సంఘ సభ్యులు నరేష్, భూమయ్య, రాజేశ్వర్ , మహిపాల్ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఫిషియన్)

స్క్రీన్-2	సలార్ 10.20, 7.20, 10.30
	హాయ్ నాన్న(తెలుగు)-1.30
	డెవిల్(తెలుగు)-4.25
స్క్రీన్-3	డెవిల్(తెలుగు)-10.15,7.30,10.30
	సలార్(తెలుగు)- 1.10,4.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సలార్(తెలుగు)- 11.25, 6.10, 9.45
	బాబుల్‌గమ్(తెలుగు)-3.00
స్క్రీన్-2	డెవిల్(తెలుగు)-11.15,6.00
	సలార్(తెలుగు)-2.25 9.10
స్క్రీన్-3	బద్మాష్ గాలీకీ(తెలుగు)-12.25
	ఉమాపతి(తెలుగు)-3.15
	హాయ్ నాన్న(తెలుగు)-6.45
	యానిమల్(తెలుగు)-10.00
స్క్రీన్-4	డుంకీ(హిందీ)-12.20 6.55
	హాయ్‌నాన్న(తెలుగు)-3.40
	బబుల్‌గమ్(తెలుగు)-10.15
దేవి	డెవిల్(తెలుగు)
నటరాజ్	బబుల్‌గమ్(తెలుగు)
లలితామహల్	సలార్(తెలుగు)
విజయ్	సలార్(తెలుగు)

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	50	75
జీరకాయ	60	90	దోసకాయ	20	40
దొండకాయ	40	60	ఆలుగడ్డ	16	30
జీర్నినుకాయ	40	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	60	80
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,450	వెండి (కిలో)	77,300
22 క్యారెట్స్	58,506		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	750